


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 01 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 323 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

**పలు కీలక అంశాలపై చర్చ**

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని

➤ మిగతా 2వ పేజిలో..

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్





హైదరాబాద్,ఫిబ్రవరి28 ((అక్షరంన్యూస్)

పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు

➤ మిగతా 2వ పేజిలో..



## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

- విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి
- లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం

హైదరాబాద్,ఫిబ్రవరి28 (అక్షరంన్యూస్)

పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లఢానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి.

➤ మిగతా 2వ పేజిలో..

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

**పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం**




హైదరాబాద్,ఫిబ్రవరి28(అక్షరంన్యూస్)

నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరించి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే

➤ మిగతా 2వ పేజిలో..

## భాజాపా పాలనలో అణచివేత విధానాలు

- పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్

హైదరాబాద్,ఫిబ్రవరి28(అక్షరంన్యూస్)

సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్య్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం

➤ మిగతా 2వ పేజిలో..

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

- భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** ((అక్షరంన్యూస్)

మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ
- తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం

హైదరాబాద్,ఫిబ్రవరి28(అక్షరంన్యూస్)

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ

➤ మిగతా 2వ పేజిలో..



## దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

- దేశరక్షణలో హైదరాబాద్ కీలకం
- గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి28(అక్షరంన్యూస్)

దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోం దని తెలంగాణ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను

➤ మిగతా 2వ పేజిలో..

## మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28** (అక్షరంన్యూస్)

వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం

➤ మిగతా 2వ పేజిలో..

## సొరంగ ప్రమాదంలో 8మంది సజీవసమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది



**నాగర్‌కర్నూలు, ఫిబ్రవరి28**(అక్షరంన్యూస్)

శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న

➤ మిగతా 2వ పేజిలో..

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

➢ మొదటి పేజి తరువాయి

సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.



అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

## భాజాపా పాలనలో అణచివేత విధానాలు

➢ మొదటి పేజి తరువాయి

చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

➢ మొదటి పేజి తరువాయి

పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

➢ మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిం చారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజనీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఏఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

➢ మొదటి పేజి తరువాయి

పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి.. వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్ సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## సొరంగ ప్రమాదంలో 8మంది సజీవసమాధి

మొదటిపేజీ తరువాయి.. ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతుమట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు .

ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి.. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

➢ మొదటి పేజి తరువాయి

దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్ధాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

## ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

**జిల్లా ఎస్పీ: సింధు శర్మ**



కామారెడ్డి జిల్లా/కామారెడ్డిఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్: నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టు దళసభ్యులు జిల్లాఎస్పీ సింధు శర్మ ఎదుట లొంగిపోయారు శుక్రవారంజిల్లా ఎస్పీకార్యా లయంలో ఏర్పాటు చేసినవిలేకరులసమావేశంలో జిల్లాఎస్పీ వివరాలను వెల్లడించా రు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలపట్ల చూపిస్తున్న ఆదరణ మావోయిస్టులకు ప్రభుత్వం కల్పించే పునరావాసం పట్ల ఆకర్షితులై జనజీవన స్రవం తిలో కలిసి కుటుంబ సభ్యులతో గడపాలని నిర్ణయించుకున్న ఇద్దరు మావోలు లొంగి పోయారని తెలిపారు నిషేధితమావోయిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయకుమార్ అలియాస్ ఆకాష్ ఛత్తీస్గడ్ రాష్ట్రానికిచెందినబీజాపూర్ జిల్లా పుట్లపల్లి గ్రామానికి చెందిన సోడి బాలకృ ష్ణ అని తెలిపారు సిపిఐ మావోయిస్టు పార్టీ పతనం అంచున ఉందని ఛత్తీస్గడ్ లో జ రుగుతున్న ఘటనలను చూసిపార్టీలో కొన సాగడం కష్టమనే ఉద్దేశంతో జనజీవన స్ర వంతిలో కలిసి కుటుంబ సభ్యులతో జీవిం చాలని నిర్ణయించుకున్న ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసులను ఆశ్రయించారని తెలిపా రు ఛత్తీస్గడ్ లో చాలామంది మిలీషియా స భ్యుల సానుభూతిపరులు పార్టీని వదిలి ఇ తర ప్రాంతాలకుతరలిపోతున్నరనివీరి ద్వా రా సమాచారం తెలిసిందన్నారు. వీరిద్దరూ సిపిఐ మావోయిస్టు దళ సభ్యులుగా పలు సంఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు ఈ కా ర్యక్రమంలో జిల్లాఎస్పీ తో పాటు అడిషన ల్ ఎస్పీ నర్సింహారెడ్డి పోలీస్ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.


## భవన నిర్మాణరంగ కార్మికులు సభ్యత్వ న మోదు చేసుకోవాలి

**మండలకమిటీఅధ్యక్షుడు: మార్లు సాయి బాబా**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్: సభ్యత్వం లేనిభవన నిర్మా ణ రంగ కార్మికులు వెంటనే సభ్యత్వ నమో దు చేసుకోవాలని మండల కమిటీ అధ్యక్షు డు మార్లు సాయిబాబా సూచించారు శుక్ర వారం ఎల్లారెడ్డి మండలంలోని అడవి లిం గాల గ్రామ భవన నిర్మాణ కార్మికసంఘంఆ ధ్వర్యంలోకార్మికులసభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కార్మికులకు సంఘంలో సభ్యత్వం ఉంటేనే నిజమైన కార్మికుడి గా గుర్తింపు ఉంటుందని తెలిపారు కార్మికు ల సభ్యత్వాన్ని బట్టి భవన నిర్మాణ కార్మిక లేబర్ కార్డుల సంఖ్య తెలుస్తుందని తెలిపా రు ఈ కార్యక్రమంలో అడవినింగాల గ్రామ భవన నిర్మాణ కార్మికులు వడ్డే రాజేందర్ పందింటి సాయిలుమార్గం రవీందర్ పిట్ల సంగమేశ్వర్ మార్గం పోచయ్య ఎరుకల ప్ర కాష్ వడ్డే రమేష్ సెంట్రింగ్ గణేష్ తదితరు లు పాల్గొన్నారు

## విద్యుద్ఘాతంతో మంటలు అంటుకొని ముగ్గురు మృతి..ఐదుగురికి తీవ్ర గాయాలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ :

షార్ట్ సర్క్యూట్ తో ముగ్గురు మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పుప్పాలగూడ పాషాకాలనీలో ఉస్మాన్ అనే వ్యక్తి కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో ఉస్మాన్ ఇంట్లో విద్యుద్ఘాతంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఇల్లు మంటల్లో చిక్కుకుపోయింది. ఈ ఘటనలో 7 ఏళ్ల సిజిరా ఖాటూన్ అనే అమ్మాయి, 70 ఏళ్ల జమీలా ఖాతూన్, 40 ఏళ్ల సహానా ఖాతూన్ లు మంటల్లో పూర్తిగా కాలిపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరినీ కష్టం మీద రక్షించారు. వీరిలో ఇద్దరికి ఫ్రాక్చర్ గాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 3 సిలిండర్లు పేలిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో విషయాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ఆర్నకొండ జడ్పీఎచ్ఎస్ కి వాటర్ ప్లాంట్ బహుకరణ



చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో గల 136 మంది విద్యార్థులకు డబుల్యూడీడబ్ల్యఎస్ ఎన్జీవో వారి సుమారు 2లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో గంటకు 500 లీటర్లు కెపాసిటీ గల %=ూ% రివర్స్ ఆస్మోసిస్ ప్లాంట్ (రక్షిత మంచినీటి సరఫరా) చేసే యంత్రం ను ఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఏ.జమున తమ సంస్థ తరఫున పాఠశాల కు అందించడం జరిగినందులకు , నేటి నుండి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చినందులకు పాఠశాల ప్రధానోపాధ్యయులు దీక్షితుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఎన్జీవో వారికి కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞా నశాస్త్రదినోత్సవాన్నిఘనంగా జరుపుకున్నా రుఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన సైన్సు సంబంధిత ప్రాజెక్టు లను తయారుచేసి ప్రదర్శించారు భారత దేశ అంతరిక్ష పురోగతిని తెలిపే రాకెట్ టె క్నాలజీ పర్యావరణం మనిషి గుండెలో ప్ర సరణ వంటి అంశాలకు సంబంధించిన ప్ర దర్శనలు అధ్యాపకులనువిద్యార్థులను ఆ కట్టుకున్నాయికార్యక్రమంలో భాగంగాఐ క్యూఏసిసమన్వయకర్త డాక్టర్ విశంకర య్య మాట్లాడుతూ హేతుబద్ధమైన ఆలోచ నతో సైన్స్ ను అర్థం చేసుకోవాలనివిజ్ఞానం వాస్తవాలపైఆధారపడి నిర్మాణమవుతుంద ని అన్నారువైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్ర కాంత్ మాట్లాడుతూ విజ్ఞానరంగంలో ఉన్న గొప్పతనాన్ని వివరించి ప్రతి ఒక్క విద్యార్థి ని విద్యార్థులు పరిశోధన పరంగా మొగ్గు చూపాలని విద్యార్థులకుసూచించారు ఈ కార్యక్రమంలో టీఎస్ కేసి సమన్వయకర్త జెశివకుమార్ సైన్స్ విభాగం ఇంచార్జ్ డాక్ట ర్ బి అరుణ్ కుమార్ అధ్యాపకులు అమరే శంప్రభాకర్ రావు డాక్టర్ నాగనిక డాక్టర్ గం గారెడ్డి డాక్టర్ సిద్ధిరాజు చంద్రకాంత్ శశిధర్ రాణి మోహిన్ సురేష్ రెడ్డి సంగీత కిరణ్ కు మార్ స్వప్న దశరథ్ మహమూద్ తదితరు లుబోధనేతర సిబ్బందివిద్యార్థినీ విద్యార్థు లు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ కోదండరామ్ ను కలిసి వినతి పత్రం అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవిన్యూ ఆఫీస్ స్లీపర్స్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రెవిన్యూ ఆఫీసులో పనిచేస్తున్న గత 30 సంవత్సరాలుగా ఆఫీసులు ఉడుస్తూ సేవలు చేస్తున్నాం అయినా కనికారం లేదు గతంలో 4000 వేల రూపాయల వేతనం ఇచ్చేవారు . ప్రస్తుతం 2000 వేల రూపాయల ఇస్తున్నారు . ఈ 2000 కూడా 9 నెలలుగా ఇవ్వడం లేదు అంటూ హైదరాబాద్ తెలంగాణ జన సమితి నాంపల్లి ఆఫీసు కు వెళ్లి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు రెవిన్యూ మినిస్టర్ తోటి మరియు గవర్నమెంట్ తోటి మీ జీతాలు మీ ఉద్యోగ భద్రత గురించి మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి.బాబు , రాష్ట్ర నాయకులు రామనాథం , జిల్లా నాయకులు రవి , నాగేశ్వరావు , రెవిన్యూ స్లీపర్సు పొన్నపల్లి సుగుణ , తంబళ్ల అరుణ , ఎస్ కే మదర్ , బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## బిజేఎంసిలో పలు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ :

బండగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో ఆయన పలు ఎజెండాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా రంజాన్ మాసాంతర వరకు ఏర్పాట్లు, పలు వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ట్రేడ్ లైసెన్సు జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే అడ్వర్టైజ్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లు, ఆల్ అసిస్డ్ అండర్ అస్సెజ్డ్ వసూలు, ఇంజనీరింగ్ విభాగంలో పలు పనుల పురోగతి, స్వయం సహాయక సంఘాలు, పలు లక్ష్యాల సాధన, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్బ్యాక్, తాగునీటి వనరులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు పలు అంశాలపై దేశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తే క్రమంలో అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ మంజులత, డిప్యూటీ ఈఈ జి యాదయ్య, పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవ్పల్లి డివిజన్లో సమస్యల పరిష్కారానికి చొరవ తోకల శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ :

మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో నూతన పైప్ లైన్, సీసీ రోడ్ల పై జలమండలి మున్సిపల్ అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తోకల శ్రీనివాస్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తన దృష్టికి తేవాలని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి, తలారి చిన్న, కొండల్ ముదిరాజ్, అంజి, మహమ్మద్, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, జలమండలి మేనేజర్ రేణుక ప్రసాద్, మున్సిపల్ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్, పౌష్టికాహారం లోపంపై అవగాహనా సదస్సు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు రఘునాథపాలెం మండల పరిధిలో గల వేపకుంట్ల గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్థ కో-ఆర్డినేటర్ నాగఫణి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా డాక్టర్ దయాకర్ పాల్గొని విద్యార్థులలో అయోడిన్, పౌష్టికాహారం లోపం వల్ల కలిగే సమస్యల్ని విద్యార్థులకు వివరంగా వివరించడం జరిగింది. పిల్లలు ఉదయం తప్పకుండ బ్రేక్ ఫాస్ట్ చేయాలని, కూరగాయలు, ఆకు కూరలు ఎక్కువగా తినాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, చైనీస్ నూడిల్స్, చైనీస్ ఫ్రేయిడ్ రైస్ తినకూడదని తెలియజేశారు. రాగిజావా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందని వివరించారు. పప్పుల నుండి శరీరానికి ప్రోటీన్ లను అందిస్తుంది అని తెలియజేసారు. వైట్ షుగర్, మైదాతో తయారయినా ఏ పదార్థం అయినా తినకూడదని చెప్పారు. ఐరన్ లోపం వలన రక్త హీనత వస్తుంది. అయోడిన్ లోపం వలన గాయిటర్ వ్యాధి వస్తుందని దానివలన మెడ వద్ద లావుగా తయారవుతుందన్నారు. ఆకు కూరలు, కూరగాలల్లో క్యాల్సియం పుష్కలంగా ఉంటుందని తప్పకుండ తీసుకోవాలన్నారు. వాటిని ఫుల్ గా ఉడికించకుండా ఆఫ్ బయిల్ తో తింటేనే మంచిది అన్నారు. క్యారెట్, కీరా, బీట్ రూట్ ఎక్కువగా తినాలని విద్యార్థులకు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జివిఎస్వీఎస్ఎస్వీబీ నారాయణ. వైస్ ప్రిన్సిపాల్ వి.జాన్సీ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు,

అవుట్ రీచ్ వర్కర్స్ సునీత, స్వప్న, నవీన్, ఉపేందర్, కళాకారులు పుల్లారావు, చంద్రమోహన్, సత్యనారాయణ, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటా మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ :

ప్రజలకు ఎలాంటి కష్ట సమయాల్లో అయినా తనవంతుగా సహాయ సహకారాలను అందిస్తారని బట్టి నాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ అన్నారు. పాల లలిత కుమార్తె వివాహానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయంగా రూ.16 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలకు తన వంతుగా అండగా నిలుస్తున్నారని అన్నారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టిస్తే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.



# విద్యార్థుల నైపుణ్యానికి సైన్స్ దోహదం చేస్తుంది... ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్

**శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా "నేషనల్ సైన్స్ డే" వేడుకలు..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం, ఫిబ్రవరి 28 : విద్యార్థుల నైపుణ్యానికి సైన్స్ దోహదం చేస్తుందని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ అన్నారు. ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో 'నేషనల్ సైన్స్ డే' వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వారు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను పాఠశాల ఆవరణలో స్వతాహాగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిబిసెంట్ కాలేజ్ ఫిజిక్స్ శాస్త్ర విభాగ లెక్చరర్ జి. కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎగ్జిబిట్స్ అన్ని కూడా చాలా బాగున్నాయని, విద్యార్థులు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించారన్నారు. పొల్యూషన్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుండెలో రక్తనాళాలు మూసుకుపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ డిటెక్టర్, అటామిక్ మోడల్, కార్బన్ ప్యూరిఫైడ్ ఇన్ ఎయిర్, తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్తు మీద తయారుచేసిన ఎగ్జిబిట్స్ తనను బాగా ఆకట్టుకున్నాయని, ఇలాంటి ప్రయోగాల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని తక్కువ సమయంలో ఎక్కువ ఎగ్జిబిట్స్ తయారు చేశారు. అందులో ప్రతిదీ విలువైనదని, వాటిని తయారు చేసినందుకు విద్యార్థులను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికిచెందిన చీకులసైదులు తం డ్రి చీకుల నర్సింలుగురువారంఅనారోగ్యం తో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడువెల్లుట్ల సంతోష్ కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యా న్నికల్పించి తనప్రగాఢ సానుభూతి తెలిపారు పరామర్శించిన వారిలో ఆయనతోపా టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యామ రాజయ్య ఒట్లం భూమయ్యనర్వ శంకర్ ఒ ట్లం ప్రకాష్ తదితరులున్నారు

## స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 28 / అక్షరం న్యూస్ :

విద్యార్థులకు స్వయం పరిపాలన గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పి నర్సింహులు అన్నారు. శుక్రవారం శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల ఉపాధ్యాయులుగా మారి పాటలను బోధించారు. ఎంఈఓగా టీ పుష్పాంజని, ప్రధాన ఉపాధ్యాయురాలిగా వై శ్రీవాణి, ఉపాధ్యాయులుగా అంకిత, అనురాధ, స్నేహానిక, రోహిణి, అమర్, వి కార్తీక్, బి కార్తీక్ విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి. నర్సింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యవస్థల గురించి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మేరకు స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాలలో జరుపుకోవడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి నిర్మలాదేవి, జె. హరిత, ఎంపీ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ్ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

# ఖమ్మం ఇళ్ళ సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం..

- త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం..
- సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం..
- టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ
- ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం.. ఆకుతోట ఆదినారాయణ
- జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుద్దాం...పల్లా కొండల్ రావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి రాష్ట్ర స్థాయిలోకూడా తాము కోట్లాడుతామని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తెలిపారు.శుక్రవారం జెడ్పి అతిధిగ్రహంలో

జరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడ్తూ రెండు దశబ్దాల తరువాత గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తూజివోను జారీ చేసి స్థలాన్ని కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయపన చేయాడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు.రాష్ట్రంలోని జర్నలిస్టులంతా ఖమ్మం వైపు చూస్తున్నారని సమాచార శాఖ మంత్రి ఈ జిల్లాకు చెందిన వారైనప్పటికి జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.సమాజహితం కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టులు నిరుపేదలు అయినప్పటికి వారికి ఉచితంగా భూమి ఇవ్వడం లేదని ప్రభుత్వ మార్కెట్ విలువకే జర్నలిస్టులు భూమిని కొనుకుంటున్నారనే విషయాన్ని మంత్రులు విస్మరించరాదన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులో కీలక శాఖలు కలిగిన ఈజిల్లాలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని కూడా పొందిపర్చినందునా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జర్నలిస్టుల పక్షపాతిగా నిలవాలని ఆయన సూచించారు.సుప్రీంకోర్టు తీర్పు పై ఇంకా లోతుగా ఆధ్యాయం చేయాల్సిన అవసరం ఉందని,అయినప్పటికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి ఇళ్ళ స్థలాలు ఇతర అంశాలపై త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తామన్నారు.మంత్రులు దిగివచ్చి జర్నలిస్టులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే మంత్రులను జర్నలిస్టుల కుటుంబాలు గుండెలో పెట్టుకుంటారని లేదంటే ఆందోళన బాట పట్టుతామన్నారు చరిత్రలో పోరాటం చేయకుండా ఏ సమస్య పరిష్కారం కాలేదనే నగ్న సత్యాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఖమ్మం నగర జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో ప్రత్యక్ష కార్యచరణకు జర్నలిస్టులంతా సిద్దం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీడియా అకాడమి చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పటికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమవైపే పయనిస్తామన్నారు. ఇళ్ళ స్థలాలతో పాటు అక్రిడేషన్లు,హెల్త్ కార్డులు

ఇతర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామ న్నారు. జర్నలిస్టులంతా ఐకమై లక్ష్యం వైపు పయనించాలన్నారు.

టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించేందుకు దశలవారిగా పోరాటమే శరణ్యమన్నారు. ఖమ్మంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికి కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైనవారందరికి హౌజింగ్ సోసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు.కొంత మందిని హౌజింగ్ సోసైటిని చంపాలని చూస్తున్నారని కాని జర్నలిస్టులంతా కలిసి ఈ సోసైటిని రక్షించుకోవాలని కోరారు.

టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు మాట్లాడ్తూ ఖమ్మంజిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి చాలా సార్లు మంత్రులను కలిశామని అయినప్పటికి పట్టించుకోవడం లేదని,సుప్రింకోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేస్తున్నందునా ఉద్యమబాట పట్టడమే సరైన మార్గమని ఆయన అన్నారు.ఖమ్మం నగరంతో జిల్లాలోని అన్ని మండలాల విలేఖర్ల సమస్యపై కూడా అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు.

టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మంజిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు.రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఉపాధ్యక్షులు మైసా పాపారావు, కోశాధికారి వై సాంబశివరావు, డైరెక్టర్ పి వి సత్యనారాయణతో పాటు పాత్రికేయ మిత్రులు మైనోద్దిన్, నామ పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, ఎం ఉపేందర్,గుద్దేట్టి రమేశ్ బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, కళ్యాణ చక్రవర్తి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి...
- గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు.

ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సప్రీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు.



రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 28

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పలు గ్రామాలలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేర కులస్తులను ఘనంగా సన్మానించారు టైలర్ పై

చిన్న విశ్లేషణ ప్రతీ వ్యక్తికి టైలర్ అవసరం ఉంటుంది. మనం ధరించే బట్టలు మనకు తగ్గట్టుగా కుట్టి ఇచ్చే వ్యక్తి టైలర్ (దర్జీ). మంచి బట్టలతో మనం అందంగా హుందాగా కనపడటానికి దోహదపడే వ్యక్తి టైలర్. మనందరికీ అంతటి అవసరమైన వ్యక్తి టైలర్.

రెడీమేడ్ మీద మోజు.. ఈ వృత్తిలో కూడా సాధకబాధకాలు లేకపోలేదు. ఇప్పుడు రెడీమేడ్ గార్మెంట్స్ బ్రాండెడ్ షాపులు వచ్చేయడంతో టైలర్స్ కి పని 70-75 శాతం వరకు తగ్గిపోయింది. రెండు, మూడు దశాబ్దాల ముందు కాలంలో వీరి వైభవం వెలిగిపోయేది. ఉమ్మడి కుటుంబాలు వలన అందరికీ బట్టలు అవసరమే కనుక టైలర్స్ కి చేతినిండా పని ఉండేది. ముఖ్యంగా సంక్రాంతి దసరా వంటి పండుగల సమయాల్లో రాత్రుళ్ళు కూడా పని చేయాల్సి వచ్చేది. వేసవి సెలవల తరువాత విద్యార్థులకు యూనిఫాం బట్టలు కుట్టే సీజన్ కూడా వీరికి కీలకమే. ఇక చరిత్రలోకి వెళితే 1845 ప్రాంతాల్లో ఒక



అమెరికన్ మహిళ ధరించడానికి బట్టలు తనకి నచ్చిన విధంగా లేకపోవడంతో ఇబ్బందులు పడేది. తనని ఎంతగానో ప్రేమించిన భర్త విలియమ్స్ హౌవే తన భార్య పడుతున్న ఇబ్బంది చూడలేక అహర్నిశలు పదకొండు నెలలు శ్రమించి లెగ్ కుట్టు మిషను కనిపెట్టి 1846లో వాడుకలోనికి తెచ్చిన ఈరోజు ఫిబ్రవరి 28న అంతర్జాతీయ టైలర్స్ డే గా జరుపుకోవడం ప్రారంభించారు. ఒకప్పుడు ఎంతో వైభవంగా వెలిగిన టైలర్స్ ఇప్పుడు దర్జాలేని దర్జీ బ్రతుకులుగా మారింది కారణం నగరాల్లో పట్టణాల్లో రెడీమేడ్ గవర్నమెంట్ షాపులు బాగా పెరిగిపోవడం అబ్బాయిలు అమ్మాయిలు కూడా సాంప్రదాయ దుస్తులు ధరించడం మానేసి నవ నాగరికత ముసుగులో రెడ్మి బట్టల కోసం వెంపర్లాడడం సాధారణమైపోయింది ప్యాషన్ అంటూ ఒంటికి అతుక్కుపోయి రెడీమేడ్ బట్టలు ధరిస్తున్నారు ఈ బ్రాండ్ వలన టైలర్ కి పని బాగా తగ్గిపోయింది కుట్టిన బట్టల్లో ఉన్న హొందాతనం దుస్తులు ఉండదు ఒకపక్క పని తగ్గిపోవడం మరోవైపు ప్రభుత్వాల నుంచి ఎటువంటి రాయితీ ప్రోత్సాహాలు లేకపోవడం టైలర్స్ జీవనం భారంగా మారింది కొన్ని వృత్తుల వారికి జీవన వృత్తి ఇస్తున్న ప్రభుత్వాలు ఇంత ముఖ్యమైన దరిజలకి ఇవ్వకపోవడం చాలా బాధాకరం ఈ విషయంలో ప్రభుత్వాలు స్పందించి టైలర్స్ కి మేలు కలిగే విధానాలు అమలులోకి తేవాలి. ఒకప్పుడు ఎంతో వైభవంగా వెలిగిన టైలర్స్ ఇప్పుడు దీనస్థితిలో జీవిస్తున్నారు ప్రభుత్వం వీరుపై దృష్టి సాధించి జీవనోపాధి మెరుగుపరిచే విధంగా జీవోలు తీసుకొచ్చి వారి ఉపాధికి ఎలాంటి ఆపద లేకుండా చూసి దర్జీ కుటుంబాలలో చిరునవ్వులు వెలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయండి..

-లబ్ధిదారుల వివరాలు గ్రామాల్లో ప్రదర్శించండి.

ఆర్థిక, వ్యవసాయ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)



రైతు భరోసా పథకంలో భాగంగా మూడు ఎకరాల వరకు లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయండి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం ఉదయం ప్రజాభవన్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల పేర్లు అందరికీ కనిపించేలా, గ్రామాల ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎన్టిపిసి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా రాములు కార్యదర్శిగా తిరుపతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమానికి కృషి చేస్తామని, నాయి బ్రాహ్మణ సేవా సంఘ ను రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసే దిశగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు రామాంజనేయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు చెన్నా రాములు ప్రధాన కార్యదర్శి కంది తిరుపతి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బసంత్ నగర్ బుగ్గ రామస్వామి ఆలయ ప్రాంగణములో ఎన్టిపిసి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుల బాంధవులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామాంజనేయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాల్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టిపిసి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతి సభ్యుడు ఒక దాటి పైకి రావలసిన అవసరం ఉందని అందరు కలసి ఐక్యమత్యంతో సమస్యల పరిష్కారానికి, మరియు నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు మండల అధ్యక్షుల సమక్షంలో నూతన కార్యవర్గాల్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కంది సాయిలు, అధ్యక్షులు చెన్నా రాములు, ప్రధాన కార్యదర్శి కంది తిరుపతి, కోశాధికారి చెన్నా రమేష్, కంది సాగర్, ఉపాధ్యక్షులు గజ్జెల రణధీర్, ప్రచార కార్యదర్శి సూత్రం ప్రమోద్, కార్యనిర్వాహక అధ్యక్షులు వడ్లూరి కుమార్, కార్యనిర్వక కార్యదర్శి కొత్వాల్ సతీష్ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల రాజయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం కు ఒక గుంట భూమి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంది చంద్రయ్య, సుందరగిరి అంజయ్య, కంది నాగరాజు, కంది మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా మేకల సతీష్ నియామకం

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్



పెద్దపల్లి కి చెందిన మేకల సతీష్ ని ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షునిగా ఐఎన్టియుసి తెలంగాణ స్టేట్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్ నియమించడం జరిగింది తన నియామకానికి సహకరించిన కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి టీపీసీసీ నాయకులు పెర్క శ్యామ్ కి మరియు ఐఎన్టియుసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్ కి మేకల సతీష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ మేళా

-పాఠశాల పిల్లల్ని అభినందించిన ఎంఈఓ

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్:



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళా పలువురిని ఆకర్షించింది. పిల్లలు తయారుచేసిన వివిధ నమూనాలు, ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, పెద్దంపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి, తల్లిదండ్రులు, గ్రామస్తులు సైన్స్ మేళాను సందర్శించి, పాఠశాల పిల్లల్ని అభినందించారు. సైన్స్ మేళాలో ఒక చిన్నారి స్టెతస్కోప్ తో ఎంఈఓ గుండె కొట్టుకొనడాన్ని పరీక్షించింది. సైన్స్ మేళాలో జనతా ఫ్రిడ్జ్, కూలర్, టీవీ, అగ్నిపర్వతం, ఇండ్లు, దుస్తుల రకాలు, ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పక్షులు, జంతువులు, చెట్లు, ప్రథమ చికిత్స పెట్టె, అస్థి పంజరం, శ్వాస వ్యవస్థ, మూత్రపిండాలు, జీర్ణ వ్యవస్థ, గాలిమర, విటమిన్లు, గణిత భావనలు, ఆకారాలు, టాన్ గ్రాం మొదలైన నమూనాలను తయారు చేశారు. గాలి ఒత్తిడిని కలుగజేస్తుంది, మాయావర్షం వంటి అనేక ప్రయోగాలు చేసి చూపించారు. భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన శాస్త్రం దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పిల్లల్లో శాస్త్రీయ భావనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పరిసరాల విజ్ఞానం, గణిత సబ్జెక్టులపై పిల్లలకు క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పిల్లలకు త్వరలోనే బహుమతులను ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కె. శ్రీవాణి, తల్లిదండ్రులు పిల్లలు గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## మంగళ గూడెంలో కోమటి నారాయణకు నివాళులర్పించిన... కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి నారాయణ గుండెపోటుతో మరణించగా.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యులు శివయ్య, వెంకట నరసయ్య తదితరులను ఓదార్చి.. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తొలినుంచి కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగా పనిచేసిన మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కొప్పుల చిన్న వెంకటయ్య, కన్నేటి అనిల్, కొప్పుల నాగేశ్వర రావు, పాతూరి మోహన్, దుర్గం కోటి తుపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు..ఎల్. శ్రీనివాసరావు, ఎస్పై పిసిఆర్ , మ్మం, కె. మైసయ్య, ఏఆర్ఎస్ ఐ (ఏఆర్) ఎస్ .వీరస్వామి, ఏఆర్ ఎస్ ఐ (ఏఆర్) ఎండి. అజ్మతుల్లా, ఏఎస్ ఐ తిరుమాలయపాలెం పిఎస్. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సైన్స్ డే




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 28 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని, భౌతిక శాస్త్రపరిశోధనలను మలుపు తిప్పిన దృగ్విషయం రామన్ ఎఫెక్ట్ ను భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్నారని అందువల్ల ఆ తేదీని జ్ఞాపకార్థంగా జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటారని, భారతదేశంలో పుట్టి భారత దేశంలో ప్రయోగాలు చేసి నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక శాస్త్రవేత్త సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు వేణు, నరేందర్, నాగలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్లో పోల్ ఇండియా గోల్డ్ మెడలిస్టుకు అధికారుల సన్మానం



జ్యోతి నగర్ ఎన్ టి పి స ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కొత్త గూడెం జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ అథ్లెట్ మీట్ సింగరేణి సంస్థ తరుపున "సైక్లింగ్" విభాగం పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన వెంకట తిరుపతి రెడ్డి ని శుక్రవారం ఓపెన్ కాస్ట్ 5 ఆవరణలో ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, మేనేజర్ అనిల్ గాబెల్, సేఫ్టీ ఆఫీసర్ కొనుగోటి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు ప్రతి ఒక్కరు తమకు వీలైన సమయంలో క్రీడల్లో పాల్గొన్న తో పాటు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాడంతో మానసిక ఉల్లాసం నూతన ఉత్తేజాన్ని పెంపొందించడంతో మన రోజువారి దినచర్యలో ఉత్సాహమైన జీవన శైలి గడపచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత అసంఘటిత కార్మికుల కనీస వేతన జీవ సవరించి అమలు చేయాలని సిఐటియు ఉద్యమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతన జీవోలను సవరించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ 2025 మార్చి1-7 వరకు జరప తలపెట్టిన క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కోరుతూ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం 26000/- రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 మార్చి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకురాష్ట్రవ్యాప్తంగా జరిగే కనీస వేతనాల క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కే రాజ్ కుమార్, నారాయణ, సంపత్,వెంకన్న, శ్రీనివాస్, పరమేష్, భూమయ్య, భాస్కర్, శ్రీనివాస్, మల్లయ్య, రాజేశం,పోచయ్య పాల్గొన్నారు.

## లక్ష్యంతో పయనిస్తే విజయం మీ వెంటే

### -ట్రినిటీ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి

### ట్రినిటీలో ఘనంగా పరంపర 2-25 వేడుకలు




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్**

ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం పరంపర 2%ఖ%25 డిప్లొమా ఫేర్వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రినిటీ విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో పట్టుదలగా చదివితే విజయం మీ వెంటే ఉంటుందని అన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తద్వారా తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచేందుకు ఫీల్డ్ ట్రిప్ ఇండస్ట్రియల్ విజిట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ గణేషన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు పరిశ్రమల్లో డిప్లొమా విద్యార్థుల పాత్ర అవకాశాల గురించి వివరించారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ ఏవో సురేష్ రాజిరెడ్డి చొప్పరి వంశీ వివిధ విభాగాల హెచ్ఓడీలు విద్యార్థులు పాల్గొన్నారు

## మేరు భవన్ లో ఘనంగా జరిగిన టైలర్స్ డే వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ ఏరియా గోదావరిఖని పట్టణంలో గల మేరు భవన్ లో మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాకూర్ టైలర్స్ డే సందర్భంగా రామగుండం నియోజకవర్గ టైలర్స్ వృత్తిపై జీవనోపాధి కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరికి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తాజా మాజీ కార్పొరేటర్ లిమహంకాళి స్వామి బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వృత్తికి సంబంధించి మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా వచ్చేటువంటి ఫలాలను అందరికీ అందే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది మరియు మేరు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల రమేష్ అన్నగారు మాట్లాడుతూ టైలర్ వృత్తి మీద జీవనోపాధి చేస్తున్నటువంటి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఏకతాటిపై నడవాలని సూచిస్తూ అభివృద్ధిని కాంక్షించడం జరిగిందిఅనంతరం మహంకాళి స్వామి మరియు గట్ల రమేష్ సీనియర్ టైలర్స్ ఓనర్స్ కి అండ్ వర్కర్స్ కి మెటీరియల్ ఓనర్స్ కి మిషన్స్ సెల్లర్స్ ని శాలువాతో సన్మానించారు. కేక్ కట్ చేసి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో మేరు కులం సభ్యులు మరియు పద్మశాలి కుల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగిందిఈ సందర్భంగా కీర్తి నాగరాజు మాట్లాడుతూ వేడుకలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు మరియు కార్యక్రమం విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు అధిక సంఖ్యలో పాల్గొన్న టైలర్ ఓనర్స్ కి మరియు టైలర్ వర్కర్స్ కి కుట్టు మిషన్ అమ్మేవారికి మరియు మెటీరియల్స్ అమ్మేవారికి మరియు మిషన్స్ రిపేర్ చేసేవారికి పేరుపేరునా ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 28(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించి ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. మరియు విద్యార్థుల వసతి గృహాన్ని సందర్శించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో ఆరా తీశారు. వంటగదిని సందర్శించి వంట సామాగ్రి, భోజనాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల విశ్రాంతి గదిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కు 20 నెలల జైలు శిక్ష 4 వేల జరిమానా.లి

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిర్లక్ష్యం గా ట్రాక్టర్ నడిపి వ్యక్తి మృతి,మరొక్కరి గాయాలకు కారణమైన వ్యక్తికి 20 నెలల జైలు శిక్ష ,?4వేల జరిమానాను విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి గురువారం తీర్పునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ .రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి లద్నాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి పొన్నం గౌడ్(48) గీత కార్మికుడు అతని భార్య పద్మ 19/11/2016 తమ ద్విచక్ర వాహనం పై బొక్కల గుట్ట కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమం లో అల్లూరు సబ్ స్టేషన్ వద్ద 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన భీమగోని విద్యా సాగర్ ట్రాక్టర్ ను ను ను అతివేగం గా ,అజాగ్రత్తగా. నడిపి ద్విచక్ర వాహనం పై వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదం లో పొన్నం గౌడ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య పద్మ కు సాయి టం గాయాలయ్యాయి. మృతుని బావ మరిది లద్నాపూర్ కు చెందిన పులిబాపు పిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ ఐ ఎం.లక్ష్మయ్య విద్యాసాగర్ పై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ ను దాఖలు చేశారు. అనంతరం టు టౌన్ ప్రస్తుత సీఐ పి..ప్రసాద రావు ,ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం లు సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేదఫర్వీన్ తన వాదనలు వినిపించారు. ఈరోజు నిందితుని పై నేరం రుజువు కావటం తో న్యాయ మూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ,డీ సి పి చేతన ఐపిఎస్., గారు ,ఏ సి పి మడత రమేష్ గారు అభినందించారు.

# పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

### హక్కుల పోరాటంపై దిశానిర్దేశం
### మార్చి 9న చలో హైదరాబాద్‌లో 7వ పద్మశాలి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణం లోని ఆర్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సంఘం నాయకులు బూర్ల లక్ష్మీనారాయణ వాసాల నీలయ్య సంయుక్త అధ్యక్షతన జరిగిన ఈ సభలో పద్మశాలి సంఘం బలోపేతం హక్కుల సాధనపై ప్రముఖంగా చర్చించారు. మార్చి 9న హైదరాబాద్‌లో నిర్వహించే 17వ పద్మశాలి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా బూర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కర్ర ఎవరి చేతిలో ఉంటే వారిదే పెత్తనం అనే ధోరణితో నడుస్తున్నాయని విమర్శించారు చట్టసభల్లో తమ హక్కుల కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో పోరాడాలని సంఘ నాయకులకు పిలుపునిచ్చారు గడ్డం జగన్నాథం మాట్లా డుతూ 1921లోనే అఖిల భారత పద్మశాలి సంఘం స్థాపించబడిందని సంఘం బలోపే తానికి వివిధ యూనిట్లు ఏర్పాటు చేశామని తెలిపారు కుల బాంధవులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలి సంఘం శక్తిని చాటాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు పార్టీలకు అతీతంగా మనమంతా పద్మశా లులం అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నినాదంతో ఎక్కువ స్థానాలు గెలవాలని ఆకాంక్షించారు. మార్చి 9న జరగబోయే సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి మాట్లాడుతూ మార్చి 9న హైదరాబాద్‌లో 17వ పద్మశాలి మహాసభ 8వ తెలంగాణ ప్రాంత మహాసభలు జరుగు తాయని కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి కుల సంఘంగా అభివర్ణించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్ దాసరి ఉష గుండేటి రాజేష్ గ్యాజంగి లక్ష్మణ్ బూర్ల లక్ష్మీనారాయణ డీవీఎస్ మూర్తి వేముల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-28 అక్షరం న్యూస్**



ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై లిఅదనపు కలెక్టర్లు డి వేణు, జె.అరుణ శ్రీ లతోలి కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పట్టిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డి సి ఎస్ ఓ రాజేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఏసీపి కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ

**.... డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ**

**గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -28 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా లిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ,లి కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు. స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్ మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరించే నేరమని, ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో



జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, పాల్గోన్నారు.

# గాయత్రి విద్యా నికేతన్‌లో సైన్స్ ఎక్స్ పో

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్**

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత డా. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా ఆవిష్కరణలకు శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు శాస్త్ర అభివృద్ధి సమాజంలో ఎంత ముఖ్యమో వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు "శాస్త్రం మన జీవితంలో ఓ కీలక పాత్ర పోషిస్తోంది విద్యార్థులు అన్వేషణ భావనను పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు విద్యార్థులకు విజ్ఞ శాస్త్రం పట్ల అభిరుచి కలిగేలా వారిలో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విజ్ఞాన సంబంధిత ప్రదర్శనలు



ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ విధానం న్యూ ఇన్నోవేషన్ ఆఫ్ ఫార్మింగ్ వ్యర్థాల నుండి కరెంట్ ఉత్పత్తి ప్లాస్టిక్ నుండి ఇటుకల తయారీ, అగ్ని ప్రమాదాలను పసిగట్టే నమూనా పార్క్ ఆఫ్ ట్రిగొనమెట్రీ తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని - 2025 లో పాల్గొన్న అమీమా తహ్రీం (9వ తరగతి) మరియు గైడ్ టీచర్ ఎం. సదానందం లకి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు ఈ కార్యక్రమం విజ్ఞాన సాధనలో విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు శాస్త్రవేత్తల గొప్పతనాన్ని గుర్తు చేస్తూ విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ సదానందం శ్రీనివాస్ రమేష్ బాబు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## అనారోగ్యంతో మహిళ మృతి

మహబూబాబాద్ జిల్లా/కొత్త గూడ/ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)

కొత్త గూడ మండలం లోని పోగుళ్లపల్లి గ్రామానికి చెందిన నోముల ఉప్పలమ్మ వయస్సు 80 అనారోగ్యం తో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8-30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

# మేరు కులస్తులకు రాయితీ రుణాలిచ్చి ఆదుకోవాలి

### మేరు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కీర్తి రాజయ్య

### పెద్దపల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

సమాజంలో మనుషులు ధరించే దుస్తులు కుట్టి జీవనం సాగించే మేరు జాతి కులస్తుల జీవనయానం రోజు రోజుకీ కడు దయనీయంగా మారుతోంది వివిధ రకాల దుస్తులు రెడీమేడ్ రూపంలో మార్కెట్ లో అంగడి సరుకులుగా దొరుకుతుండడంతో దుకాణంలో తాన్ లను మీటర్ లుగా కొనుగోలు చేసిన బట్టలు కుట్టి జీవించే మేరు కులస్తుల బతుకులు దుర్భరంగా మారాయని ప్రభుత్వం మేరు కులస్తులకు రాయితీపై రుణాలను అందించి ఆదుకోవాలని మేరు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు కీర్తి రాజయ్య మేరు కోరారు జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ మేరు కులస్తుడు కీర్తి శంకరయ్య కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రాంతాలకు జిల్లాకు చెందిన నాయకులు కీర్తి రాజయ్య మొలుగూరి అశోక్ మొలుగూరి రమేష్ కీర్తి నవీన్ మాడిశెట్టి లింగయ్య అరిగెల జితేందర్ రాపర్తి నర్సింగం రాపర్తి రమేష్ వొడ్నాల శ్రీనివాస్ రావుల రవి గూడెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ అభివృద్ధి సాంకేతికత తోనే సాధ్యం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్:



సహజ వనరులను వినియోగించుకుంటూ ప్రపంచం అభివృద్ధి మార్గంలో ప్రయాణించాలంటే సాంకేతికత అనే సాధ్యమని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా రామగిరి మండలం లోని స్థానిక వాణి సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలించి పరిశోధనల దిశగా విద్యార్థులు అడుగు వేయాలని వారు సూచించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్విజ్, రంగోలా, ఉపన్యాస పోటీలు మరియు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పశాంత్ రెడ్డి సతీమణి డా, మమత రెడ్డి ఎంపిక చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రీ ఎస్ ఓ టు జి ఎం గుంజపడుగు రఘుపతి, రామగిరి ఎస్సై దివ్య, ప్రముఖ పిల్లల వైద్యాన్ని పనులు డాక్టర్ ప్రవీణ్, పాఠశాల పీఈటి బొద్దుల తిరుపతి, సైన్స్ విభాగం ఉపాధ్యక్షులు కౌదల్య, అనిత ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తాలుగా ఎదగాలి.

### జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్.



తెల్కపల్లి ఫిబ్రవరి 28(అక్షరం న్యూస్)

విద్యార్థులు ఎల్లప్పుడు కొత్త కొత్త అంశాలను అన్వేశిస్తు భావి భారత శాస్త్ర వేత్తలు గా ఎగాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సూచించారు.

జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం మండలకేంద్రలోని వివిధ పాఠశాలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక కే కే రెడ్డి పాఠశాల లో కార్యక్రమాన్ని జిల్లావిద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంబించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు వేరు వేరు లక్ష్యాలను పెట్టుకొని ముందుకెళ్తారు కాని శాస్త్రవేత్తలు కావాలనే లక్ష్యంతో భాగా చదివి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని అయన అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు 300 వందల వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంఇఓ సి. శ్రీనివాస్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ కె. లక్ష్మారెడ్డి ప్రిన్సిపాల్ కె కార్తిక్ కుమార్.యు.బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి- 28 అక్షరం న్యూస్

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఎస్టీలో వర్గీకరణ చేయాల్సిందే తుడుం దెబ్బ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 28(అక్షరం న్యూస్)



గంగారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్టీలలో లంబాడీలను కలపడం వల్ల ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆదివాసులకు చెందాల్సిన లబ్ధి చెందడం లేదని రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోవడం జరుగుతోందని అన్నారు అందుకే ఎస్టీలలో వర్గీకరణ చేస్తే ఆదివాసీలకు సమగ్ర న్యాయం జరుగుతోందని వారు అన్నారు ప్రపంచ ఆదివాసి మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మార్చి 8న ఆదివాసి మహిళా సంఘం మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు ఆదివాసి ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర యాదగిరి మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సువర్ణపాక వెంకటరత్నం చీమల శివకుమార్ గంగారం కొత్తగూడ గూడూరు బయ్యారం గార్ల మహబూబాబాద్ కేసముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్:

41 సంవత్సరాల రెండు నెలల సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరాల వయస్సు పూర్తితో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉపాధ్యాయులు జక్కు సత్యనారాయణమూర్తి ని పాఠశాల ఆవరణలో పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ శోభన్ రావు, సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు, పుర ప్రముఖులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ చేనేత కండువా కప్పి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

## స్వయం భూ కట్ట రాజరాజేశ్వర స్వామిఆలయ చైర్మన్ గా అల్లం జగదీష్



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ స్వయం భూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీని గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గా అల్లం జగదీష్, కమిటీ సభ్యులగా మెరుగు వినోద్ ,రామిల్ల రాజేందర్ ,మేకల రవి, కానుగంటి అనిల్, పాలితం సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగాఈ ఆలయం కమిటీ కమిటీ లేకపోవడంతో ఆలయ అభివృద్ధి నోచుకోలేదని ఇకనుంచి ఆలయ అభివృద్ధికి మా శాయశక్తుల కృషి చేస్తామని నూతన కమిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి .యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ.. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతకుముందు ఉపాధ్యాయురాలు ప్రమీల ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద పరిష్కారానికి గులేరు ను తయారుచేసి విద్యార్థులకు ప్రదర్శించి చూపించారు. గులేరు సహాయంతో కోతుల బెడద తొలగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో టైలర్స్ డే వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్:

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28 న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే జరుపుకుంటారని అన్నారు టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మగౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న టైలరింగ్ చేసే వృత్తిపరంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూట్ల శ్రీహరి, క్యాషియర్ వొడ్నాల రమేష్, యూనియన్ సభ్యులు వొడ్నాల రాజయ్య, రావుల శ్రీనివాస్, వొడ్నాల గట్టు స్వామి, రాయబారపు రాజయ్య, సొమ రాజయ్య, ఉమ్మాల సదయ్య, గాజుల సూరయ్య, గోలి శ్రీకాంత్, పాసికంటి రవీందర్, రవీందర్, తిప్పనవేన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తడా శ్రీసిటీ నీ సందర్శించి, అక్కడ ఉత్పత్తి అయ్యే పలు సంస్థల ఒక్క యూనిట్స్ నీ పరిశీలించిన

### రాష్ట్ర వ్యవసయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)




నెల్లూరు:-భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార గమ్యస్థానాలలో ఒక్కటైనా తడా శ్రీసిటీ నీ సందర్శించి అక్కడ ఉత్పత్తి అయ్యే పలు సంస్థల ఒక్క యూనిట్స్ నీ పరిశీలించిన తెలంగాణా రాష్ట్ర వ్యవసయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ శ్రీ సిటీ ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా దాని ప్రత్యేక ప్రయోజనాలను హైలైట్ చేస్తూ సంస్థ ప్రతినిధులు సమగ్ర ప్రజెంటేషన్ మన యుగంధర్ కి ఇచ్చారు. దాని వ్యూహాత్మక స్థానం, రంగాలవారీ వైవిధ్యం, సామాజిక మౌలిక సదుపాయాలను చెప్పారు మరియు ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల కలిగే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు.

## ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 28:



అనుమతులు లేకుండ హైదరాబార్ కు ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని మం దలంలోని కోమల్ల టోల్ గేట్ వద్ద శుక్రవారం పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం ఎలికేశ్వరం బొమ్మపూర్ ఇసుక క్వారీ నుండి మెట్ పల్లి జగిత్యాలకు లారీలో ఇసుక తరలించడానికి అనుమతులు తీసుకుని అటు వైపు వెళ్లకుండ హైదరాబాద్ కు తరలిస్తుండగా ఇసుక లారీని పట్టుకున్నట్లు తెలిపారు. ఆక్రమంగా ఇసుక తరలిసు న్న లారీ డ్రైవర్ బద్దం సంజీవ రెడ్డిని అదుపులోకి తీసుకుని, ఇసుక లారీని యాదాద్రి భువనగిరి మైనింగ్ అధికారులకు అప్పజేప్పగా రూ.50 వేల జరిమానా విధించారని తెలిపారు. అనుమతులు లేకుండ ఆక్రమంగా ఇసుక, మట్టి రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.నరేష్ హెచ్చరించారు.

# రవాణా శాఖలోబ్రోకర్ల రాజ్యం...

**ఖమ్మం ఫైళ్లు కదిలేది కోడ్ పడితేనే.. లేదంటే.. రేపు రా మాపురా..డిటిఓ ట్రాన్స్ఫర్..**
**తో రెచ్చిపోతున్న అవినీతి మాఫియా.. అధికారుల కన్నుగప్పి ఏజెంట్లతో లక్షల లావాదేవీలు..**
**వాహన యజమానులకు ప్రభుత్వ సేవలు దూరం... బ్రోకర్ల చేతుల్లో పరిపాలన..బ్రోకర్ల గుట్టు రట్టయిందా?**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 అక్షరంన్యూస్)



ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి తారాస్థాయికి చేరింది. అధికారుల చేతుల్లో కాకుండా, బ్రోకర్ల కంట్రోల్‌లోనే ఫైళ్లు కదులుతున్నాయి.. కోడ్ పడితే పని చకచకా అవుతుంది, లేకపోతే 'రేపు రా మాపురా' అనాల్సిందే.డిటిఓ ట్రాన్స్ఫం- అవినీతికి బీజం?డిటిఓ ట్రాన్స్ఫర్ అయిన తర్వాత స్థానిక ఎం.వి.ఐ. బాధ్యతలు చేపట్టడంతో పరిస్థితి మరింత దిగజారిందని వాహన యజమానులు వాపోతున్నారు. నేరుగా కార్యాలయానికి వెళ్లినవారి పనులు నెలల తరబడి పడుతూ ఉండగా, బ్రోకర్ల ద్వారా వెళ్తే గంటల్లోనే ఫైలు కదులుతోందని ఆరోపణలు వస్తున్నాయి.

అధికారుల రహస్య కోడ్ వ్యవహారం..ఏదైనా ఫైల్ ముందుకు కదలాలంటే బ్రోకర్ల ద్వారా కోడ్ పడాల్సిందే. కోడ్ పడిన వెంటనే పత్రాలు కదిలిపోతాయి, లేదంటే 'అది లేదు, ఇది లేదు' అంటూ లొసుగులు వెతికి పనులు అటకెక్కిస్తున్నారు. ఇక, ప్రభుత్వ సేవలను నేరుగా పొందాలని భావించే వాహన యజమానులకు మేమిద్దామా అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ప్రభుత్వ ప్రకటనలు -గౌండ్ రియాలిటీ వేరు..ఏజెంట్లను ఆశ్రయించవద్దని, నేరుగా కార్యాలయాన్ని సంప్రదించమని అధికారులు ప్రకటనలు ఇస్తున్నా, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. అధికారులే ఏజెంట్లతో కుమ్మక్కై వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా వెళ్లినవారి పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయనే ప్రశ్నకు అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు.అధికారుల గర్జన - బ్రోకర్ల హవా..ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, స్థానిక రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిని అరికట్టడంలో వారిదీ మౌనం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెంట్లు, అధికారులు కలిసి వాహన యజమానులను నడుమొచ్చినట్లు లాక్కొస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆధార్, ఇన్సూరెన్స్ పత్రాలను స్కాన్ చేసి ఇవ్వాలని కొత్తగా కొత్త విధానాలను అమలు చేస్తూ మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**బ్రోకర్ల రాజ్యం కూల్చడానికి ప్రభుత్వం ఏం చేస్తుంది?**

ఇకనైనా మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఖమ్మం రవాణా శాఖలో పెరుగుతున్న అవినీతిని అరికట్టాలని, ప్రభుత్వ సేవలను ప్రజలకు నేరుగా అందేలా చర్యలు తీసుకోవాలని వాహన యజమానులు కోరుతున్నారు.







# ఆరోగ్యం- మహాభాగ్యం

## పండ్లు ఎలా తినాలి? : పండ్లను తినేటప్పుడు ఇలాంటి పొరపాట్లు అస్సలు చేయకండి..

పండ్లను సర్వ్ చేయడం ఆరోగ్యానికి మంచిదని తెలిసిందే. పండ్లు శరీరానికి పోషకాలను అందిస్తాయి. సహజసిద్ధంగా లభించే పండ్లలో అనేక పోషక గుణాలున్నాయి. రకరకాల పండ్లను తీసుకోవడం శరీరానికి ఎంతో అవసరం. విటమిన్లు పుష్కలంగా ఉండే పండ్లు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి.కొన్ని పండ్లకు చర్మం రంగును తగ్గించి, వయస్సుతో వచ్చే ముడతలను నివారించే శక్తి కూడా ఉంది. అందుకే జబ్బు వస్తే పండ్లు తినమని వైద్యులు సూచిస్తుంటారు. మరికొందరు పండ్లను ఏదో ఒక విధంగా తింటారు.కొందరు పండ్లను పచ్చిగా తింటారు. మరికొందరు జ్యూస్, మిల్క్ షేక్ తాగుతారు. పండు నుండి లభించే పండులో ఎటువంటి మార్పు లేదు, అది ఎంత సేవించినప్పటికీ. అయితే, మనం పండ్లను సరిగ్గా తినకపోతే, అది అందించే విటమిన్లను మనం కోల్పోతామని మీకు తెలుసా? అవును, పండ్లు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను పెంచడానికి, మనం వాటిని సరిగ్గా తినడం చాలా ముఖ్యం.సరిగ్గా తినకపోతే మనం కూడా తినలేం. కాబట్టి పండ్లు సరిగ్గా తినడం ఎలా? సరైన మార్గం ఏమిటి? ప్రయోజనాలు ఏమిటి? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో.ఈ 4 తప్పులు పండు యొక్క ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయి!



**1. మిక్సింగ్ మరియు తినేటప్పుడు దీన్ని గుర్తుంచుకోండి!**

వివిధ పండ్లను మిక్స్ చేసి తినేటప్పుడు కాంబినేషన్ సరిగ్గా ఉండాలి. అవును, తీపి పండ్లను సిట్రిక్ పండ్లతో కలపకుండా తినడం మంచిది. మిక్స్‌డ్ ఫ్రూట్స్ తింటుంటే తీపి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. మీరు పుల్లని పండ్లు తింటే, పుల్లని పండ్లు మాత్రమే తినండి. ఎందుకంటే ఒక్కో పండు మీ పొట్టలో వివిధ జీర్ణ రసాలను విడుదల చేస్తుంది. ఉదాహరణకు, పైనాపిల్ మరియు నారింజను మామిడితో ఎప్పుడూ కలపకూడదు. పుచ్చకాయతో కలిపిన ఏ పండ్లను తినవద్దు. ఎందుకంటే పుచ్చకాయ పండులో నీటిశాతం ఎక్కువగా ఉండడంతో పాటు త్వరగా జీర్ణమయ్యే శక్తిని కలిగి ఉంటుంది.పుచ్చకాయ పండులో ఉన్నంతగా జీర్ణమయ్యే శక్తి మరే పండులోనూ లేదు. కాబట్టి మీరు పుచ్చకాయ తినాలనుకుంటే, దానిని మాత్రమే తినండి. కలవకండి.అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?అన్నవాహిక క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? ఈ క్యాన్సర్‌కు కారణమేమిటి?

**2. పండ్ల కోసం ఉప్పు-చాట్ మసాలాను ఉపయోగించవద్దు!**

ఇప్పుడు నగరాల్లో ప్రతిచోటా మీరు పండు బండ్లను కనుగొనవచ్చు. రుచిగా ఉండేందుకు చాట్ మసాలా, ఉప్పు కలుపుతారు. చాలా మంది ఫ్రూట్ బాల్ ప్రేమికులు ఈ కలయికను ఇష్టపడతారు. అయితే మీకు ఒకటి తెలుసా? ఇలా ఉప్పు మరియు చాట్ మసాలా పండు శరీరానికి మంచిది కాదు. అవును, పండులో ఉప్పు కలపడం వల్ల వెంటనే పండు నుండి నీరు విడుదలవుతుంది. ఈ నీరు పండ్ల నుండి పోషకాలను వేరు చేస్తుంది. అందువలన, ఉప్పు కలిపిన పండు విటమిన్లు లేకుండా తింటారు. అలాగే ఉప్పు, చాట్ మసాలాలో ఉండే సోడియం మన శరీరంలో నీరు నిలుపుకునేలా చేయడం వల్ల కిడ్నీలకు మంచిది కాదు. కాబట్టి మీరు పండ్లను తినేవారైతే, దానికి ఎప్పుడూ ఉప్పు మరియు చాట్ మసాలా వేయకండి. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**3. రాత్రి భోజనం తర్వాత పండ్లు తినవద్దు!**

భోజనం తర్వాత పండ్లు తినడం మంచిది. భోజనం చేసిన తర్వాత పండు తినాలని మనసు చెబుతోంది. ఇంకెప్పుడూ ఇలా చేయవద్దు. ఎందుకంటే భోజనం తర్వాత పండ్లు తింటే అది జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. పండ్లలోని చక్కెర కంటెంట్ కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్లతో పులియబెట్టి, జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. కాబట్టి ఈ సమయంలో మీరు కడుపు నొప్పి మరియు ఇతర సమస్యలతో బాధపడవచ్చు. కాబట్టి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం మంచిది కాదు. పండ్లు తినడానికి ఉత్తమ సమయం కనీసం 30 నిమిషాల నుండి ఒక గంట భోజనం తర్వాత మరియు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో.

**4. పండు కోసిన తర్వాత కడగవద్దు!**

పండ్లను కత్తిరించిన తర్వాత వాటిని ఎప్పుడూ కడగాలి. పండ్లు మరియు కూరగాయలను తినడానికి ముందు కడగడం మంచిది, కోసిన తర్వాత ఎప్పుడూ. కోసిన తర్వాత పండును కడిగితే అందులోని విటమిన్లు, మినరల్స్ కూడా కొట్టుకుపోతాయి. కాబట్టి పండు ఉపయోగించేటప్పుడు ఈ పొరపాట్లు చేయకండి.

**5. పండు కోసం ఇతర ఆలోచనలు!**

ఇది కాకుండా, ఉదయం తర్వాత పండు తినే సమయం మధ్యాహ్నం. అంటే కొన్ని కారణాల వల్ల మీరు ఉదయం పండు తినలేకపోతే, మధ్యాహ్నం మాత్రమే తినవచ్చు. ఉదయాన్నే పండ్లు తినడం చాలా మంచిది. మీరు నిత్యం వ్యాయామం చేసే వారైతే, వ్యాయామానికి అరగంట ముందు పండ్లను తినడం వల్ల వ్యాయామానికి కావాల్సిన శక్తి, నీరు అందుతాయి. ఇది మీ

## పొట్ట తగ్గాలంటే.. ఇవి..!

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు.. కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి.వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ కూడా తినాలి.ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



# మోడల్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





కరీంనగర్/చిగురుమామిడి/ఫిబ్రవరి 28(అక్షరం న్యూస్)

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని చిన్నములకనూరు గ్రామం లోని మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి, ప్రిన్సిపాల్ శ్రీ హర్షిత్ కౌర్, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ.... భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ ప్రతిపాదించిన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గాను సర్ సివి రామన్ నోబెల్ పురస్కారాన్ని పొందారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రముఖ శాస్త్రవేత్తల గూర్చి ఉపన్యసించారు. విద్యార్థుల కు క్విజ్ పోటీలు, రంగోలి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులను సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ సైన్స్ యొక్క ఆవిష్కరణ లు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులందరూ సైన్స్ పట్ల అభిరుచినిపెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. విజేతలకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ పీజీటీలు కొండల్ రెడ్డి, శ్రీధర్,ముక్తి ప్రసాద్ సుమలత శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన మడ్డి ఉమా సంపత్ గౌడ్ కు ఇద్దరు కూతుర్లు ఉండగా మొదటి కూతురుకు పెళ్ళి నిశ్చయమై పెళ్ళి చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుడంతో గ్రామానికి చెందిన రాగుల పర్శరాములు గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు 10000, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ 5000 మామిడి అనిల్ 5000 బుధవారం శ్రీనివాస్ 5000 మల్లాపూర్ గ్రామానికి చెందిన రావుల పరుశరాములు గౌడ్ 5000 కర్ణ బత్తుల మనోహర్ 5000 గోపు మల్లారెడ్డి 2500 కాల్వ మల్లేశం 2500 మొత్తం రూ.40,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆ కుటుంబానికి అందించి చేయూతనందించారు. పెళ్లి మార్చి 02 న ఉండడంతో దయనీయ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ చిరు సహాయాన్ని అందించామన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం సమ్మయ్య, పత్రి కనకయ్య, గట్టు వెంకటేష్, చెన్నాడి శ్రీధర్, ఆశిక్ పాషా, రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్, బుర్ర వెంకటేష్ గౌడ్, గూడా సందీప్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి ని మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 28 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ పట్టణం నందు గాంధీభవన్లో జరిగిన టిపిసిసి విస్తృత సమావేశానికి సత్తుపల్లికాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని గాంధీభవన్ నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మీటింగ్ అనంతరం ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ పోతురాజు కిషోర్, మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ప్రకాష్, కృష్ణవంశీ , మురళి ఎస్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **15 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28( అక్షరంన్యూస్)

గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూలి గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచనలతోనే ఆవిష్కరణలు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**యస్.బి.ఐ.టి. లో జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే ఆవిష్కరణలు అయ్యాయని

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని అన్నారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని కలెక్టర్ తెలిపారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ, ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా, 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ ని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్, బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా. స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్దితో పని చేయాలి..

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **మారుతున్న పోటీ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి..**
- **ఉన్న వనరులను ఉపయోగించుకొని పిల్లల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది..**
- **జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల బోధన శిక్షణ లో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీషు, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులుకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిచ్చేవారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు.

ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం..

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ
- జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజం అందించాలని విజ్ఞప్తి..
- ఒకే రోజు 100 మందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఐజేయు అనుబంధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉందని ప్రస్తావించారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, సమస్య పరిష్కారం కోసం యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యూనియన్ కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నాణ్యమైన , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని, ఆ రీతిలో జిల్లా, నగర కమిటీలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినిద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు యూనియన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు.

**- ఒకేరోజు వందమందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు :**

టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి ....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇంటర్ పరీక్షలు, ఎల్.ఆర్.ఎస్. పై
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన...
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూలి రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు.

మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం%డ%హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎక్స్టెండ్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 28 (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఎక్స్టెండెడ్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్టెండెడ్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కి ఆహ్వానం పలుకుతూ వారి నాయకత్వంలో వారు చూపించిన మార్గంలో రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మా వంతుగా మేము కృషి చేస్తామని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...




# కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండ గా నిలుస్తాం...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మరణించిన సోదరుడు దయ్యాల శ్రీనివాస్ కుటుంబ సభ్యుల పరిస్థితి ని గమనించి నేడు జరగబోయే మరణానంతర కార్యక్రమాలకు తన వంతు సాయంగా కుటుంబ సభ్యులకు బియ్యం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ దయ్యాల శ్రీనివాస్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ ఇతర పార్టీల నేతలు ఎన్ని బెదిరింపులు, ప్రలోభాలు పెట్టినా కాంగ్రెస్ జెండా ను విడవని కార్యకర్త అని, అటువంటి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఒక కార్యకర్తగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మీరు అదైర్యపడవలసిన పనిలేదని అన్నారు.

# ఉద్యోగస్తుల కొరతను బ్యాంకింగ్ బ్రాంచెస్ లో రిక్వైర్మెంట్ కావాలో సరిపడా స్టాఫ్ ని ప్రొవైడ్ చేయాలి..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28( అక్షరంన్యూస్)

ఉద్యోగస్తుల కొరత ఉంది దానికోసం అన్ని బ్యాంకింగ్ బ్రాంచెస్ లో ఎక్కడెక్కడ అయితే రిక్వైర్మెంట్ కావాలో సరిపడా స్టాఫ్ ని ప్రొవైడ్ చేయాలి.5 డేస్ బ్యాంకింగ్ ని త్వరలోనే ఇంప్లిమెంటేషన్ చేయాలని కోరారు.ల్.ఐబీఏ ఇచ్చిన రిజల్యూషన్ రెసిడ్యుఅల్ ఇష్యూ ని క్లియర్ చేయాలని కోరారు.గ్రాట్యుటీ ఆక్ట్ ని ఇంక్రీస్ చేసి సీలింగ్ ని 25 లాక్స్ వరకు పెంచాలని డిమాండ్ చేశారు.అండ్ వి ఒప్పొజ్ మైక్రో మేనేజ్మెంట్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్. ఔట్సోర్సింగ్ పర్మినెంట్ జాబ్స్ ఇన్ బ్యాంకింగ్. ..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్బిఐ శాఖ బ్రాంచ్ మేనేజర్ బి. వెంకటేశ్వర్లు ,ఫీల్డ్ ఆఫీసర్ సత్య , సర్వీస్ మేనేజర్, ఎస్బీఐ యూనియన్ లోకల్ సెక్రటరీ నరసింహారావు, స్టాఫ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ట్రినిటీ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలతో సైన్స్ ఎక్స్పో- 2025. సైన్స్ ఎగ్జిబిషన్ ను ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి ప్రారంభించి, తయారుచేసిన ప్రాజెక్టులను, ప్రయోగాలను ఉపాధ్యాయ బృందం ఎం భూదేవి, పి సువార్త, డి బాపు, కే మౌనిక, టి సమ్మయ్య, ఎం గీతా, అవినాష్, కే సౌందర్య, బి మంగ లతో కలిసి పరిశీలించనైనది. సైన్స్ పరిజ్ఞానం అనేది ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలి. ప్రతిభ కనబరిచిన ఏం రితిక, థర్డ్ క్లాస్, విద్యార్థికి మెడల్ అండ్ సర్టిఫికెట్ ఇచ్చి, పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందజేయమైనది సివి రామన్ఎఫెక్ట్ గాను నోబెల్ బహుమతిని, పొందారు. మీరు కూడా ఇప్పటినుంచే సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించుకొని సైంటిస్టులుగా ఎదగాలని విషెస్ ను తెలియజేస్తున్నాను. ఇట్టి సైన్స్ ప్రదర్శనలో 45 ఎగ్జిబిట్స్ విద్యార్థులు తీసుకొని వచ్చి పాల్గొన్నారు.

## కోమాళ్లలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 28: మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవా న్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంతి పరావర్తనంపై సివి.రామన్ జరిపిన పరిశోధనకు 1930లో ప్రపంచంలోనే అత్యున్నత తమైన నోబెల్ బహుమతి లభించింది.

రామన్ ఎఫెక్ట్ ను కనుగొని శాస్త్ర ప్రపంచాన్ని అబ్బుర పర్చడంతో సివి రామన్ సేవలను స్మరించుకుంటూ 28 ఫిబ్రవరి 1987 నుండి కళాశాలలు, విద్యాలయాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైన విషయం విదితమే. దీంతో కోమల్ల పాఠశాలలో నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ ఫోటోలు చేతబూని విద్యార్థులు సైన్స్ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్సుందర్, ఉపాధ్యాయులు మాధవి. సంతోష్ రెడ్డి, పుష్ప, అన్నపూర్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక కాంట్రాక్ట్ లెక్చరర్ కఠినంగా శిక్షించాలి..

- మైనర్ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చలర్ పై పోక్సో కేసు నమోదు చేయాలి..
- విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తే సహించం..
- ఏఐఎస్ఎఫ్ - ఎస్ ఎఫ్ఐ - పిడిఎస్ యు - జార్జి రెడ్డి పిడిఎస్ యు - పిడిఎస్ యు
- డివైఎఫ్ ఐ -ఏఐడి డబ్ల్యు ఏ - ఎన్ఎఫ్ ఐ డబ్ల్యు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొందరు లెక్చరర్ లు వృత్తికే కళంకం తెస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, జార్జిరెడ్డి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్ పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డివైఎఫ్ ఐ - జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ ఎన్ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అన్నారు. ఇటీవల ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి లెక్చరర్ ను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవప్రదమైన లెక్చరర్ వృత్తిలో ఉండి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లెక్చరర్ ఆ వృతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు మండిపడ్డారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనుచితంగా ప్రవర్తించి మొత్తం లెక్చరర్ వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. విద్యార్థినులను తమ వెకిలి చేష్టలతో వేధింపులకు గురిచేసి, విద్యార్థినులు కళాశాలకు రావాలంటేనే భయపడేలా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల జోరుకు ప్రభుత్వ విద్యా రంగం కుదేలై పోతుంటే దాన్ని రక్షించాల్సింది పోయి, భక్షిస్తుంటడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే కీచక లెక్చరర్ ను కఠినంగా శిక్షించి, లెక్చరర్ వృత్తి నుండి తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన లెక్చరర్ పై పోక్సో కేసు నమోదు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 సంవత్సరాలు పైబడి ఉన్న వారిని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు లెక్చరర్స్ గా నియమించాలని నిబంధనసున్న ఆ నిబంధనలను తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు తక్షణమే కీచక లెక్చరర్ పై క్రిమినల్ కేసులు బనాయించి అరెస్టు చేయాలన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్ శివ అజయ్ మనోజ్ వినోద్ . వీరబాబు ప్రతాప్ రాకేష్ రాజు గోపి త్రినాథ్ మహేష్ తాటినిర్మల. వెంకటలక్ష్మి పూజిత నాగచులోచన బేగం అజిత అమరావతి తదితరులు పాల్గొన్నారు..

## గుత్తా వెంకటేశ్వరరావును పరామర్శించిన నాగండ్ల శివానంద...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 28 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు ను పలువురు రాజకీయ నాయకులు జర్నలిస్టులు పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే శుక్రవారం జన్నారంలో స్వగృహంలో గుత్తా అనంతరామయ్య చిత్రపటానికి టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద నాయకులు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ పాత్రికేయులు కొండపల్లి శ్రీనివాసరావు వై బుచ్చి రామారావు నాయకులు గారపాటి అశోక్ కట్ట నాగేశ్వరరావు గుత్తా నాగేశ్వరరావు జాలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి సేవా కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్)ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని కంచనపల్లి క్రాస్ రోడ్డు వద్ద శ్రీవాసవి సేవా సంఘం రఘునాథపల్లి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, శ్రీవాసవి సేవా సంఘం సభ్యులు ఓరుగంటి శంకర్ లి%శీ% గం, గండె లిరిల్ కుమార్. శ్రావణ్, గందె రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొత్కపల్లిలో ఘనంగా సైన్సు దినోత్సవం



ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 28అక్షరం న్యూస్)

జాతీయ సైన్సు దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో భాగంగా సైన్సు రంగవల్లి, చార్టులు, మోడల్స్, ప్రయోగాల ప్రదర్శన, క్విజ్ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి హాజరయ్యారు

సైన్సు రంగవల్లి, ప్రయోగాల ప్రదర్శన, క్విజ్ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని,మూఢ నమ్మకాలను దూరంగా ఉంచాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని, దేశానికి ్ఞన సంపదగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు . శ్రీనివాస్, . రమేష్, . రఘుపతి, అమృత కిషోర్ మరియు ఉపాధ్యాయులు శ్రీ నివాస్, భద్రయ్య, జైపాల్ రెడ్డి, రవిందర్, పద్మావతి, శ్రీనివాస్, హరికృష్ణ, సుజన, సంజీవ్ లతో పాటు చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, శ్రీకాంత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఏన్కూర్ లో జాతీయ సైన్స్ దినోత్సవం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 28 (అక్షరంన్యూస్)వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారతదేశను శక్తి వంతంగా చూపించి సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసం గా చేదించి భారత కీర్తి ప్రపంచ విని వీధులలో రెపరెపలాడించి, రామన్ తన అనన్య సామాన్య పరిశోధన సామర్థ్యంతో రామన్ ఎఫెక్ట్ చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్సి ఏన్కూర్ నందు గత మూడు రోజులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులతో సైన్స్ రంగోలి, డిబేట్ ,వ్యాసరచన మరియు ప్రయోగాల ప్రదర్శన ,వర్కింగ్ మోడల్స్, చార్ట్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు రాఘవరావు, రాంబాబు ,సులోచన ,శ్రీరామ్ మూర్తి ఉపాధ్యాయులు శ్రీధర్ ,పుల్లయ్య, విజయలక్ష్మి ,వర్జిన్య ,చంద్ర ప్రకాష్, శంకర్రావు, భీమ్ సింగ్ ,నరసింహారావు, హతిరామ్, కృష్ణవేణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో జరిగే సోషల్ మీడియా కోఆర్డినేటర్ మీటింగ్లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 28 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ నందు

జరిగే సోషల్ మీడియా కోఆర్డినేటర్ మీటింగ్లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కోఆర్డినేటర్స్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ కిషోర్ పోతురాజు , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, సత్తుపల్లి కోఆర్డినేటర్స్ మురళి, కృష్ణవంశీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఆర్ ఎఫ్ సి ఎల్ కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము



జ్యోతి నగర్ ఎన్టీపీసీ ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నేలకంటి రాము ఆధ్వర్యంలో కార్మికుల తో కలిసి రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను కలిసి ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటానని మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని మరియు ఢిల్లీలో ఉన్న ఆర్ ఎఫ్ సి ఎల్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ హెూటల్ శంకర్ మల్లేష్ రమేష్ రెడ్డి ఎరుకల అంజి,దాత శ్రీనివాస్, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్, సొల్లు కుమార్, శ్రీనివాస్, తరుణ్, మరి కుమారస్వామి, శ్రీనివాస్ ఆనంద్, జస్వంత్, బిక్షపతి,ఫిరోజ్ తదితరులు అని విభాగం నుండి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

## కొత్త జైకా ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రాజేష్ థియేటర్ పక్కన కొత్త ఫుడ్ సెంటర్ ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నజీం గతంలో కూడా జైహ్ మండి రెస్టారెంట్ నడుపుతూ 10 మందికి ఉపాధి కల్పించారు. శుక్రవారం గోదావరిఖని రాజేష్ టాకీస్ పక్కన జైకా ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ కొత్తగా ప్రారంభించడం జరిగింది ఈ యొక్క రెస్టారెంట్ లో 10 నుండి 15 మందికి ఉపాధినిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్న యూత్ కాంగ్రెస్ నజీం కి మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నజీం కి హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా అనేక చోట్ల యువకులకు బిజినెస్ లో ప్రోత్సహిస్తూ ముందుకు నడిపే ప్రయత్నంలో భాగంగా వెళుతూ అండగా నిలబడుతున్న నజీం గారికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## తల్లికాబోతున్న కియారా అడ్వాణీ



హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. “మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది” అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. ‘షేర్షా’ సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన ‘గేమ్ ఛేంజర్’ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## పీఏసీఎస్ తరపున వ్యవసాయ శాఖ కార్యాలయం కి కంప్యూటర్ అందచేత



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి తరఫున సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి చొప్పదండి మండల వ్యవసాయ కార్యాలయానికి నూతన కంప్యూటర్ అందజేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా, రైతు బీమా మరియు పంటల సాగు వివరాలు,ఇతర ప్రభుత్వ పథకాలు ఆన్లైన్ లో నమోదు చేయడానికి వీలుగా ఉంటుందని మండల రైతుల కు ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో మండల వ్యవసాయ కార్యాలయానికి కొత్త కంప్యూటర్ సంఘం తరపున బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, సంఘ డైరెక్టర్లు సత్తు నర్సయ్య, మంగళవారం మల్లారెడ్డి, లాంబు రాజి రెడ్డి , నాంపల్లి మల్లయ్య , బండారి కొమురయ్య, దుర్గం పద్మ, మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య,కేడీసీసీ చొప్పదండి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్ , వ్యవసాయ మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ,వారి సిబ్బంది, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, సిబ్బంది మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )

జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో పలు సైన్స్ కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ సర్ సి. వి. రామన్ గారు ఫిబ్రవరి 28 1928న రామన్ ఎఫెక్ట్ ను ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందుకు గాను 1930 లో రామన్ గారికి ప్రతిష్టాత్మకమైన నోబుల్ బహుమతి లభించిందని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ కనుగొనిన ఫిబ్రవరి 28వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా ప్రకటించిందని అప్పటి నుండి ప్రతి సంవత్సరం సైన్స్ డే ను పాఠశాలలో నిర్వహించుకుంటున్నామని తెలిపినారు.

విద్యార్థులు సర్ సివి రామన్ స్పూర్తితో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపినారు. ఏ శాస్త్రవేత్త ఏ విషయాన్నీ కనిపెట్టాడో తెలుసుకోవాలని తద్వారా సమాజం అభివృద్ధి చెందిన విధానాన్ని అధ్యయనం చేయాలని కోరినారు. మన దైనందిన జీవితంలో వాడుతున్న ప్రతి వస్తువు సైన్స్ ద్వారా మాత్రమే కనుగొనబడిందని తెలిపారు. ఇవాళ అనేక వ్యాధులకు పరిష్కారాన్ని కూడా సైన్స్ మాత్రమే చూపిందని తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మూఢవిశ్వాసాలకు, అందవిశ్వాసాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మూఢవిశ్వాసాల వల్ల గ్రామాలలో అనేకమంది పౌరులు మరణించడం జరిగిందని తెలిపారు.

విద్యార్థులు ప్రపంచంలో సైన్స్ ద్వారా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపినారు. సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులైన జలపతి,సత్యనారాయణ, షరీఫ్, వీరేందర్ గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థులందరిచేత తిలకింపజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి అసంఘటిక కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా అనుమాండ్ల వేణుమాధవ్ నియామకం



కరీంనగర్ ,ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )

తెలంగాణ బిసి అసంఘటిక కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన అనుమాండ్ల వేణుమాధవ్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ,వ్యాపార సముదాయాల్లో పని చేసే కార్మికులకు కావలసిన మౌలిక వసతులు అందేలా కృషి చేయాలనీ సూచించారు. తన నియకమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వేణుమాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అర్నకొండ జెడ్పిహెచ్ఎస్ లో ఘనంగా సివి రామన్ జయంతి వేడుక



చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 28 (అక్షరం న్యూస్ )

జాతీయ సైన్స్ దినోత్సవము ను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అర్నకొండ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు అధ్యక్షతన ఏర్పడిన కార్యక్రమంలో సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలచే ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవం అనేది రామన్ ఎఫెక్ట్ కనుగొనిన దినము ను పురస్కరించుకొని జరుపుకొనడం జరుగుతున్నదని, సైన్స్ వలన మూడా ఆచారాలు, మూఢనమ్మకాలు తొలగిపోయి ప్రతి ఆచారం వెనుక సైన్స్ ఉంటుందని సైన్స్ వలన ఎన్నో లాభాలు చక్రము ను కనుగొనడం, అగ్ని సృష్టించడం, పంటలు పండించడం లాంటి ఎన్నో లాభాలు పూర్వం నుండి సైన్స్ విజ్ఞానం వల్లనే అభివృద్ధి జరిగిందని తెలిపినారు. సైన్స్ ప్రాముఖ్యతను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బలుమూరు హరిత, వెంకటేశ్వరరావు , శ్రీకాంత్, ఉమాదేవి గారు విద్యార్థులకు తమ ప్రయోగాల ద్వారా వివరించారు. విద్యార్థులు 50 మందికి పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందరికీ చూపించారు, విద్యార్థులకు ఈరోజు సైన్స్ క్విజ్ , వకృత్వ పోటీలు నిర్వహించడం, సైన్స్ పోస్టర్స్ కూడా వేయడం జరిగినది. విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ లలో ఎల్పీజీ గ్యాస్ డిటెక్టర్, మాడ్రన్ అగ్రికల్చర్ మెథడ్స్, డిటెక్టర్ అలారం, ఎలక్ట్రిసిటీ జనరేట్ బై వేస్ట్ మెటీరియల్, బయోగ్యాస్ ప్రొడక్షన్ మోడల్స్ ఎక్కువగా ఆకర్షించినవి. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏ.జమున , పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, కానుగంటి రాజమౌళి, గంగాధర్, వెంకటేశ్వరరావు, ప్రార్థన, శ్రీకాంత్ ,ఉమాదేవి, అనిత , చంద్రశేఖర్, కిషన్, మీనాక్షి విజయలక్ష్మి,విద్యార్థులు

## మానవునికి ఆదునికేతవైపు అడుగులు వేయించింది దర్జీలే

- వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి.
- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొన్న నేత.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఫిబ్రవరి 28/అక్షరం న్యూస్ - ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్బంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తెలిపారు , కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న పేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహారావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడాపోటీలు దోహదం...

- జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని చాటాలి.
- వసతులు కల్పించి క్రీడాకారులను ప్రభుత్వం పోత్సహించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.





భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఫిబ్రవరి 28/అక్షరం న్యూస్ - క్రీడలతో సమైక్య భావన, యూవకుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆర్గనైజర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటిలు దోహద పడతాయని తెలిపారు. యువకులు అసాంఘిక శక్తులవైపు ఆకర్షతం కాకుండా చదువులు, క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు దృష్టిసారించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఓడిన క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం మరింత కృషి చేయాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, అన్ని ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, ఆట వస్తువులను సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , నాయకులు నేరెళ్ల రమేష్, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ విభాగం జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్యకు ఘన సన్మానం...



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 28 /అక్షరం న్యూస్ - సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నందు జూనియర్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే రాజయ్య పదవీ విరమణ మహోత్సవం శుక్రవారం వి.శ్రీనివాస్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు పాల్గొన్నారు. అలాగే టూ టౌన్ సి.ఐ రమేష్ ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య లు పాల్గొన్నారు, వక్తలు మాట్లాడుతూ రాజయ్య సెక్యూరిటీ విభాగంలో అంచలంచెలుగా ఎదిగి జూనియర్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులు కాపాడడంలో వారు సిద్ధహస్తులు వారు మృదుస్వభావి అందరు ఉద్యోగులతో కలిసి మెలిసి వారికి సహాయ సహకారాలు అందిస్తూ వారు పదవి విరమణ సందర్భంగా రాజయ్యకు ఐఎన్టియుసి ఫిట్ కమిటీ నాయకులు, సెక్యూరిటీ ఉద్యోగులందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. వారి రిటైర్మెంట్ లైఫ్ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి శేష జీవితం కుటుంబంతో కలిసి ప్రశాంత వాతావరణంలో గడపాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఏఐటియుసి రాంబాబు ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ ఎస్ లక్ష్మణరావు, నాయకులు హనుక్రాజ్, మైస రాజేష్, జనార్దన్ రావు, రమేష్ బాబు, పి విజయ్, బాలాజీ చంద్రశేఖర రావు సీతారాం మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య కుటుంబ సభ్యులు ఇతర ఏరియా నుంచి వచ్చిన సెక్యూరిటీ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభాస్‌తో రెండు గంటలు సినిమా కష్టం..?

ప్రభాస్‌తో సింగిల్ సినిమా చేయలేకపోతున్నారా మన దర్శకులు..? రెబల్ స్టార్‌తో రెండున్నర గంటల సినిమా చేయడం అంత కష్టమా..? ప్రభాస్ డేట్స్ ఇస్తే చాలు.. కనీసం రెండు పార్ట్స్ ఉన్న సినిమానైనా చేయాలంటూ ముందుగానే బ్లైండ్‌గా ఫిక్స్ అయిపోతున్నారా..? అసలేం జరుగుతుంది..? మరి ఇప్పుడే సినిమా 2 పార్ట్స్‌గా రాబోతుంది..? ప్రభాస్‌తో పెద్ద స్పాన్ ఉన్న సినిమాలే కాదు.. పెద్ద కథలు కూడా రాసుకుంటున్నారు మన దర్శకులు. కనీసం 5 గంటల సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. బడ్జెట్ వర్కవుట్ అవుతుంది కదా అని.. ప్రతీ సినిమాను 2 భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే బాహుబలి 2 పార్ట్స్‌గా వచ్చింది.. కల్కి 2, సలార్ 2 సెట్స్‌పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభాస్ సినిమాలకు తక్కువలో తక్కువ 300 నుంచి 500 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారు నిర్మాతలు. అంత వర్కవుట్ అవ్వాలంటే 2 పార్ట్స్ ఉండాల్సిందే అంటున్నారు దర్శకులు. ప్రస్తుతం రాజా సాబ్, హను రాఘవపూడి ఫౌజీ సినిమాలను ఒకేసారి పూర్తి చేస్తున్నారు ప్రభాస్. ఇందులో రాజా సాబ్ 2 పార్ట్స్ సినిమాగా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వరసగా సీరియస్ సినిమాలు చేస్తున్న ప్రభాస్.. మారుతితో తక్కువ బడ్జెట్‌లో సరదా సినిమా చేయాలని రాజా సాబ్ షురూ చేసారు. కానీ రానురాను ఇది కూడా భారీ బడ్జెట్ అయిపోయింది. దీనికోసం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609